# : ఘటన :



రచన : కుమారి ఇంటూరి వెంకటలక్ష్మి
బి.ఏ. (ఫైనల్)

ఆది ప్రొద్దుట తొమ్మిది గంటల సమయం. వచ్చేపోయే జనాలతో పట్టణమంతా కళ కళ లాడుతూ ఉంది. ఆఫీసులకి, స్కూళ్ళకి, కాలేజీలకి వెళ్ళేవారితో ఎప్పుడు జనసమ్మర్ధంగా ఉంటుంది ఆ పట్టణమంతా, పాలకంటే తెల్లని చీరతో, తుమ్మెదరెక్కలకంటే నల్లనైన గిరజాల జుట్టుతో, చెంపకు చేరడవేసి కళ్ళతో, ఛామనఛాయ రంగులో ఉన్న ఒక విద్యార్థిని, చేతినిండా పుస్తకాలు పట్టుకొని బస్సుకోసం ఎదురు చూస్తు ఉంది. ఆమె పేరు సుధ. సుధ ఆరోజు కాలేజీకి చాలా తొందరగా వెళ్ళాలి. కాని రోజు వెళ్ళేవేళే అయింది. అందుకని సుధకి చాలా విసుగేసింది. బస్టీలలో బస్సుల రద్దీ చాలా యెక్కువ. అసలు బస్సులు రావడమే చాలా అదృష్టం. ఒకవేళ వచ్చినా ఈ మగవారంతా తుమ్మకని ఎక్కేస్తారు. అసలే విసుగ్గా ఉన్న సుధకి ఇవన్ని తలచుకొనేసరికి మరింత విసుగేసింది. ఇంతలో నిండు గర్భిణిలా బస్సువచ్చి ఆగింది. ఇక యేమాత్రం ఆలశ్యం చేసినా కాలేజీలో లెక్చరర్లచేత అక్షింతలు తప్పవని బస్సు ఎక్కేసింది సుధ. ఒక చేతిలో పుస్తకాలు, మరొక చేతిలో టిఫిను బాక్సు పట్టుకొని బస్సులో ఎక్కింది సుధ. ''ఎవరైన పుస్తకాలు పట్టుకుంటెబాగుండును'' అని అనుకుంది సుధ. కాని దురదృష్టం ఒక్క స్నేహితురాలు కూడ లేదు ఆరోజు బస్సులో. ఇంతలో డబ్బు తీద్దామనుకున్న సుధ హఠాత్తుగా బస్సు బ్రేకుపడడంతో పుస్తకాలతో సహా ముందున్న ఆవిడమీద పడింది. ఆవిడమధ్య వయస్కురాలు చూడ్డానికి చాలా మంచి మనిషిలా ఉంది. కాని ఏకళన ఉన్నదో కాని సుధ అలామీద పడడంతో ఆవిడకి చాలా కోపమొచ్చింది. ''ఏంటమ్మాయి, అలా మీదపడతావు. అయినా అన్ని పుస్తకాలెందుకో, బస్సులో యెక్కడం తెలియకపోతే మానేయ్యాలి. అందుకేనమ్మా అన్నారు, ఈ కాలంలో ఆడపిల్లలకి పెళ్ళి, పెటాకులు ఉండాలని'' అంటూ మొదలు పెట్టింది. అసలే ఎర్రగా ఉన్న సుధ బుగ్గలు మరింత ఎరుపెక్కాయి. సిగ్గుతో తలదించుకుంది. బస్సులో అందరు సుధకేసీ చూడసాగారు. కొందరు సుధని వెనకేసుకొచ్చారు. మరికొందరు కాలేజీ విద్యార్థులని గురించి కథలు కథలుగా చెప్పుకోసాగారు. సుధకి చాలా విసుగేసింది. ''నేను కావాలని పడలేదు. బ్రేకువేస్తే పడ్డాను'' అని చెప్పాలనుకుంది కాని మౌనం వహించింది. ఇంతలో అదృష్టవశాత్తు సుధ దిగవలసిన స్టాపింగు వచ్చేసింది. కాలేజీకి వెడుతోందే కాని మనసు మనసులో లేదు. ఆ మధ్య వయస్కురాలిని గురించే ఆలోచిస్తోంది. తోటి ఆడది ఆ మాత్రం అర్థం చేసుకోలేక పోయిందే అని బాధపడింది సుధ. ''అబ్బ ఎంత గట్టిగా అరచిందావిడ. పోనీ ఒకవేళ అరచినా, మరీ అంత గట్టిగానే'' అని అనుకొంది సుధ.

ఆ రోజు కాలేజీలో పాఠాలేవీ సరిగా అర్థంకాలేదు. సుధకి. ఆమె పరధ్యానాన్ని చూచి స్నేహితులు ఆశ్చర్యపోయారు. సుధ, తన అనుభవాన్నిగురించి వాళ్ళకి తెలిపింది, అంతే. అందరు ఒక్కసారి గట్టిగా నవ్వేసారు. ''ఇలాంటివి రోజు జరుగుతున్నవేగా, వీటిని అంతగా పట్టించుకో కూడదే బాబూ! అని మరింత గొడవచేసారు సుధని ఆ స్నేహితులు. అయిన సుధ చాలా బాధపడింది. ఇంటో వాళ్ళతో కూడ ఎవ్వడూ అలా అనిపించుకోలేదు సుధ.

కాలం ఎప్పుడు ఒకేవిధంగా ఉండదు. ఒడుదుడుకులు ఎప్పుడు వస్తునే ఉంటాయి. సుధ ఇప్పుడు అప్పటిలా చిన్నపిల్లకాదు. కాలేజీ చదువు పూర్తిచేసింది. ఆ రోజు సుధని చూడ్డానికి పెళ్ళివారు వచ్చే రోజు. అసలే అందాలరాణి అయిన సుధ ఆ రోజు మరింత అందంగా ఉంది. స్త్రీకి సిగ్గే అందం కదా! ఒకటే సందడిగా ఉండడం చేత పెళ్ళివారు వచ్చారని అనుకుంది సుధ. పెళ్ళికొడు[illegible] తల్లితండ్రి అందరు వచ్చారని తెలుసుకుంది సుధ. ''ఏదీ కోడలు పిల్లని చూడాలి తీసుకురండీ'' అన్నారు జానకమ్మగారు. అదే కాబోయే అత్తగారు. అంతదాకా ఎక్కడో పరధ్యాన్నంగా కూర్చున్న సుధ ఆ మాటతో ఈ లోకంలో వచ్చిపడింది. సుధని, ఆమె చెల్లెలు రమ లోపలినుంచి తీసుకొని వచ్చింది. సుధ తల్లి సుభద్రమ్మగారు సుధని నడిపించుకొని వచ్చి పెళ్ళివారి ముందు కూర్చోపెట్టారు, ''మా అమ్మాయికి వంట, పాటలు, డ్రాయింగు అన్ని వచ్చునండీ'' అని అన్నారు సుభ[illegible]

★ అతి తక్కువ ధరలో....
అతి ఉత్కృష్టమైనది.

మెర్క్యురి పెన్సిల్లు

దేశమంతటనూ
ప్రఖ్యాతిచెందిన
స్టేషనర్స్ వద్ద,

* బ్లాక్ లెడ్ మరియు * కలర్స్ లలో, లభించును.

: తయారించువారు :

ది. మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ,
నెం. 3, స్ట్రింగర్స్ వీధి : : మదరాసు-1.

మ్మగారు "ఏదైన పాట పాడమంటారా అల్లుడు గారూ?" అని అడిగారు కృష్ణమూర్తిగారు. అదే సుధ తండ్రి. అబ్బే! ఎందుకండీ, వద్దు లెండి" అని అన్నాడు పెళ్ళికొడుకు ప్రభాకరం సుధ బాధను అర్థంచేసుకొని. అసలే ముగ్గలా ఉన్న సుధ మరింత ముడుచుకుపోయింది. "అమ్మయ్య, బ్రతికించారురా దేముడా!" అని మనస్సులో అనుకుంది సుధ. "అబ్బే! ఎందుకండీ, అమ్మాయి ఎలాగూ మాయింటికి వచ్చేదేగా, అప్పుడు ఎలాగూ పాడవలసిందే అయినా మాత్రం, ఈ కాలంలో ఇంతటిని గర్వాలు, మంచివాళ్లు ఉంటారుటండీ, వదినగారూ?" అంటూ ఆమె తన వాగాటిని మొదలుపెట్టారు, జానకమ్మగారు. సుధకి ఆ గొంతు ఎక్కడో విన్నట్టుగా ఉంది. ఎక్కడ వింది చెప్మా! ధైర్యంగా ఆవిడకేసి చూడాలంటే సిగ్గు, బిడియం. అయినా ధైర్యంచేసి జడను సర్దుకుంటున్నట్టుగా మెడమీద చెయివేసి ఓరగా ఆవిడపై చూసింది సుధ. అంతే. సుధ కళ్ళు బైర్లు కమ్మాయి. అ, అవే! ఆవిడే. ఆ రోజు తన్ని బస్సులో నానామాటాలు అన్నారు ఆవిడ. ఒక్కసారి ఆనాటి సంఘటనలన్నీ కళ్ళముందు గిర్రున తిరిగింది సుధకు. సన్నని చిరునవ్వు పెదాలపై విరిసింది' "బాబోయ్! ఈవిడేనా నాకు కాబోయే అత్తగారు. అని అనుకోనేసరికి సుధగుండెలు ఒక్కసారి కొట్టుకున్నాయి. ఘటన ఏ విధంగా ఉంటే అలాగే జరుగుతుంది. విధివిలాసం. ఆవిడే తన అత్తగారిలా వస్తారని కలలో కూడ అనుకోలేదు సుధ. ఇంతలో ఇరుపక్షాల వారు సమ్మతించారు. తాంబూలాలు అవీ పుచ్చుకున్నారు. "లోపలి తీసుకెండమ్మా" అని అన్నారు కాబోయే అత్తగారు, వెళ్లేలోగా తన ప్రత్యక్ష దైవాన్ని చూడాలని అనుకొని ఓరగా చూసింది సుధ. నీకేం భయం లేదు. నేనున్నానుగా జీవిత నౌకను నడపడానికి నీకు సహాయంగా. మా అమ్మ ఒకినోటి తుదుసు మనిషి, అంటే హృదయం ఎంతో మెత్తనైనది" అని అన్నట్టుగా ఉన్నాయి ఆయన చూపులు. అంతే సుధకు ఎక్కడలేని సిగ్గుముంచుకొని వచ్చింది.

"నా జీవితానికి అంతకంటె ఇంకేం కావాలి" అన్నట్టుగా చూచి లోపలికి చెంగున పరుగుతీసింది సుధ.